ఎన్నికల సజావుకు పకడ్బందీ చర్యలు

- ఓటింగ్ శాతం పెంచేందుకు 48 ఆదర్శ పోలింగ్ కేంద్రాలు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, మే 12 : లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ఎలాంటి లోటుపాట్లు రాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నియోజవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సాధారణ పరిశీలకుడు మనోజ్‌కుమార్ మాణిక్యరావ్ సూర్యవంశీతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది, ఈవీఎంలను సెక్టార్ అధికారుల పర్యవేక్షణలో తరలించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 112 రూట్లలో 1,201 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 13వ తేదీ (సోమవారం) ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాలని చెప్పారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో 821 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిలో 7,40,747 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 2,59,265 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వివరించారు. 1,201 పోలింగ్ కేంద్రాలను 112 రూట్లుగా విభజించి 123 మంది సెక్టార్ అధికారులు, 5,600 మంది పోలింగ్ అధికారులు, 173 మంది మైక్రో అబ్జర్వర్లు, 729 మంది వాలంటీర్లు విధులు నిర్వహించనున్నారు. దివ్యాంగులను పోలింగ్ బూత్‌లకు తీసురావడానికి 729 ఆటోలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 229 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిలో లోపట, బయట 458 కెమెరాలతో పోలింగ్ పరిశీలన చేస్తున్నామన్నారు. సి-విజిల్ ద్వారా 69 ఫిర్యాదులు రాగా 53 పరిష్కరించగా 16 డ్రాప్ అయినట్లు తెలిపారు.


సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నియోజవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెకంట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే

నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో..

నేరేడుచర్ల/హుజూర్‌నగర్ : సోమవారం జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 308 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగునున్నది. పోలింగ్‌కు గంట ముందు రాజకీయ పార్టీలకు చెందిన పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో మొత్తం 2,51,444 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,21,956 కాగా మహిళలు 1,29,471 మంది, ఇతరులు-17 మంది ఉన్నారు. మొత్తం 1,332 మంది సిబ్బందిని కేటాయించారు. అత్యధికంగా హుజూర్‌నగర్ మండలంలో ఓటర్లు ఉండగా అత్యల్పంగా పాలకవీడు మండలంలో ఉన్నారు.

పోలింగ్ సిబ్బంది వివరాలు

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా 308 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 177 పోలింగ్ లోకేషన్స్‌ను గుర్తించారు. వాటిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 45 ఉన్నాయి. మొత్తం రూట్స్-29, సెక్టార్ ఆఫీసర్స్-29, రూట్ ఆఫీసర్స్-29, పోలీస్ రూట్ ఆఫీసర్స్-29 మంది ఉన్నారు. వారితో పాటు పీఓలు-358, ఏపీఓలు-358, ఇతర సిబ్బంది 616 మంది ఉన్నారు. 678 మంది పోలీస్ సిబ్బందిని నియమించారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో సుమారు 10 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

నేడు జరిగే పోలింగ్‌కు ఎన్నికల సిబ్బంది ఈవీఎంలను, పోలింగ్ సామగ్రిని తీసుకుని నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రమే చేరుకున్నారు. వారికి రవాణా సౌకర్యంతో పాటు అక్కడ వారికి కావాల్సిన సౌకర్యాలను, ఏర్పాట్లను సిద్ధం చేశారు.

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

హుజూర్‌నగర్‌లోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు, హుజూర్‌నగర్ ఆర్డీఓ వి.శ్రీనివాసులు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 45 క్రిటికల్ లోకేషన్లను గుర్తించినట్లు చెప్పారు. వాటి వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, ధైర్యంగా వినియోగించుకోవచ్చన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. వారి వెంట హుజూర్‌నగర్ సీఐ చలమందరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దర్లు నాగార్జునరెడ్డి, మంగ, సంధ్య, కవిత, శ్రీదేవి, ఉన్నారు.

కోదాడలో నియోజకవర్గంలో..

కోదాడ : లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కోదాడ నియోజకవర్గంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పట్టణంలోని బాలాజీనగర్‌లో ప్రభుత్వ గోదాం వద్ద పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలను, ఎన్నికల సామగ్రిని ఆర్డీఓ సూర్యనారాయణ పర్యవేక్షణలో పంపిణీ చేశారు. కోదాడ నియోజకవర్గంలో మొత్తం 2,45,187 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 1,19,172 కాగా మహిళలు 1,25,997, ట్రాన్స్‌జెండర్స్ 18 మంది ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ బూత్‌లు ఉండగా 150 మంది పోలింగ్ సిబ్బంది 700 మంది కేంద్ర, రాష్ట్ర పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. బాలాజీనగర్ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే కలిసి తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సామగ్రి

తుంగతుర్తి : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించే పోలింగ్‌కు సామగ్రితో సిబ్బందిని తరలించినట్లు జిల్లా అదనపు ఎన్నికల అధికారి బీఎస్.లత తెలిపారు. ఆదివారం మార్కెట్ యార్డులో ఆమె మాట్లాడుతూ మొత్తం 326 పోలింగ్ కేంద్రాలకు 1,532 మంది సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. వారితో పాటు 34 మంది సెక్టోరియల్ అధికారులు పని చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడైనా ఈవీఎంలు మొరాయిస్తే అదనపు ఈవీఎంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్యామల రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

48 ఆదర్శ పోలింగ్ కేంద్రాలు

జిల్లా వ్యాప్తంగా ఓటింగ్ శాతం పెంచేందుకు 48 ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 5 ఆదర్శ మహిళా పోలింగ్ కేంద్రాలు, 1 ఆదర్శ దివ్యాంగ పోలింగ్ కేంద్రం, 1 ఆదర్శ యుత్ పోలింగ్ కేంద్రం, 5 ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినట్లు చెప్పారు. కలెక్టర్ వెంట సూర్యాపేట ఆర్ఓ వేణుమాధవ్, డీఎస్పీ రవి, తాసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య, మహేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్ ఉన్నారు.

నేరేడుచర్ల : సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సిబ్బంది

నేరేడుచర్ల : నేరేడుచర్ల : జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు ఎండ తగులకుండా ఏర్పాటు చేసిన టెంట్లు

కోదాడ : ఎన్నికల ప్రక్రియకు సిద్ధంగా ఉన్న పోలింగ్ సిబ్బంది

కోదాడ : యువ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా పట్టణంలోని 212 పోలింగ్ కేంద్రం

తిరుమలగిరి : తొండ గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

తుంగతుర్తి : ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలేందుకు సిద్ధంగా ఉన్న సిబ్బంది

పాలకవీడు : జాన్‌పహాడ్ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది

మేళ్లచెర్వు : గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

మఠంపల్లి : మండల కేంద్రంలోని మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల అధికారులు, భద్రతా సిబ్బంది

చిలుకూరు : చిలుకూరులోని జడ్పీ పాఠశాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో..

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నియోజవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో..

సూర్యాపేటలో..

సూర్యాపేట నుంచి పోలింగ్ కేంద్రానికి తరలుతున్న సిబ్బంది

సూర్యాపేట నుంచి బస్సులో పోలింగ్ కేంద్రానికి తరలుతున్న సిబ్బంది

కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలన

- ఎస్పీ రాహుల్ హెగ్డే


సూర్యాపేట సిటీ : కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, మే 12 : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్, పోలీస్ కంట్రోల్ రూమ్, సీసీ టీవీ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌లను ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదివారం పరిశీలించారు. ఆన్‌లైన్ మానిటరింగ్ చేసే సిబ్బంది యాక్టివ్‌గా ఉంటూ విధుల నిర్వహణలో, డ్యూటీ పాయింట్స్‌లో ఉన్న సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సీసీ టీవీను, వెబ్ కెమెరాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని, అన్ని స్థితిగతులను నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఎస్ఐ విష్ణుమూర్తి, కమ్యూనికేషన్ ఎస్ఐ రాంబాబు పాల్గొన్నారు.

ఆదిశంకరాచార్య జయంతి

కీతవారిగూడెం శివాలయంలో పూజలు చేస్తున్న బ్రాహ్మణులు

గరిడేపల్లి, మే 12 : అద్వైత సిద్ధాంత కర్త, ఆదిశంకరాచార్య జయంతిని మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో బ్రాహ్మణులు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిశంకరాచార్యుల వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులకు ఆదివారం, ఆరుద్ర నక్షత్రం అన్నీ 'ఆ' కారాలు కలిసి రావడం చాలా విశేషమైన రోజు అన్నారు.

ఇటువంటి విశేషమైన రోజున గురువులను, సత్‌పురుషులను దర్శించుకోవడంతో శుభఫలితాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, భద్రయ్యశర్మ, సత్యనారాయణశర్మ పాల్గొన్నారు.

ఎరక్కపోయి ఇరుక్కుపోయింది

కిరాణ దుకాణంలోని ఓ స్వీట్ డబ్బాలో స్వీట్లు అయిపోవడంతో నిర్వాహకుడు డబ్బాను దుకాణం ముందు పెట్టాడు. అందులో ఏదో తినే పదార్థం ఉన్నదనుకున్న ఓ వీధి కుక్క ఆ ప్లాస్టిక్ డబ్బాలో తల దూర్చింది. దాంతో తల అందులోనే ఇరుక్కుపోయి రెండు రోజులుగా ఇబ్బందులు పడుతున్నది. కుక్కను పట్టుకుని డబ్బాను తొలగించాలని పలువురు జంతు ప్రేమికులు కోరుతున్నారు.

- గరిడేపల్లి, మే 12

నాగారంలో రాజు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల

ఆర్థిక సాయం

నాగారం, మే 12 : నాగారం గ్రామానికి చెందిన చిప్పలపల్లి రాజు శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన భౌతికకాయాన్ని ఆదివారం మండల వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆమె వెంట కడియం పరమేశ్, బీఆర్ఎస్ మండల నాయకులు గుండగాని అంబయ్య, చిరంజీవి, వెంకన్న, సోమయ్య, భద్రయ్య, సైదులు, మల్లేశ్, మురళి, దశరథ, అరుణ్, బాలస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

RECRUITMENT
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | యాదగిరిగుట్ట : 9182777638